క్లుప్తంగా

రాయిపల్లి వాసికి డాక్టరేట్



ఆదె మల్లేశం

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన ఆదె మల్లేశం కాకతీయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. 'నేషనల్ బ్యాక్వర్డ్ క్లాసెస్ కమీషన్ ఆఫ్ ఇండియా ఏ స్టడీ ఆన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఇట్స్ రికమండేషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై ఆలేరు మండలం సాయిగూడెంకు చెందిన కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సీహెచ్ దినేష్ కుమార్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు ఆయన డాక్టరేట్ పట్టాను పొందారు. ప్రస్తుతం ఆదే మల్లేశం నల్లగొండలో నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

మోత్కూరు : మండలంలోని పొడిచేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పేలపూడి మధు, సహోదరుడు సత్యనారాయణ చౌదరిల సహకారంతో సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను బుధవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, పిచ్చయ్య చౌదరి, ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు లింగస్వామి, లక్ష్మారెడ్డి, సతీష్, ఉషారాణి, కళ్యాణి, ఉమాదేవి, సరోజ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

భువనగిరి : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని ఇండోర్ స్టేడియం ఆవరణలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను ఏబీవీపీ ప్రాంత సహ సంఘటన కార్యదర్శి విష్ణువర్ధన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ, జిల్లా కన్వీనర్‌జూపల్లి దీపిక, నగర కార్యదర్శి నితిన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవింద్,హర్షవర్ధన్, అబి, మని, సాయి దీపక్ పాల్గొన్నారు.

డప్పుల బహూకరణ

రామన్నపేట : మండలంలోని పల్లివాడ, మునిపంపుల గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు బుధవారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి రూ. 25వేల విలువ గల డప్పులను అందజేశారు.

చౌటుప్పల్ : పట్టణానికి చెందిన పలువురు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ డప్పులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి, నాయకులు తొర్పునూరి నర్సింహ, ముప్పిడి శ్రీనివాస్, నలపరాజు రమేష్, మల్లేష్, లింగస్వామి, సురేష్, శివ, యాదయ్య, పరమేష్, నరేష్ పాల్గొన్నారు.

ట్రాక్టర్లలోని బ్యాటరీలు చోరీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెండు ట్రాక్టర్లలోని బ్యాటరీలను ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన బిల్ల బంగార్‌రెడ్డి, గుంజ శ్రీను తమ ట్రాక్టర్లను ఇళ్ల ముందు పార్కింగ్ చేయగా.. గుర్తుతెలియని వ్యక్తులు వాటిల్లోని బ్యాటరీలను ఎత్తుకెళ్లారు. బ్యాటరీల విలువ రూ.7వేల చొప్పున ఉంటుందని, బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

భువనగిరిటౌన్ : ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కమిటీ అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ నాగారం శంకర్, నరసింహ, ప్రదీప్, ఎండీ సలావుద్దీన్, బర్రె నరేష్, బట్టు సందీప్,కొండమడుగు అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

మోత్కూరు : రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీలకు మోత్కూరుకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారని పీఈటీ ఎం.యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1న చిట్యాలలోని గ్రీన్ గ్లో హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి త్రోబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన వారిలో మోత్కూరు సేక్రెడ్ హార్ట్ హైస్కూల్‌కు చెందిన క్రీడాకారులు సబ్ జూనియర్ బాలికల విభాగంలో టి.ప్రియాంక, టి.మేరి, వర్షిత, ఎస్.అభిగేయిల్, జి.వర్షిణి, బాలుర విభాగంలో డి.గౌతమ్, ఈ.వాసు, కె.హర్షవర్ధన్, ఒ.శివస్వామి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఫాదర్ ఎం.తానయ్య, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ రూబీస్సీ, పీఈటీ ఎండీచాంద్‌పాషా అభినందించారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

వలిగొండ : ఎస్సీ వర్గీకరణ అమలును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మాలమహానాడు ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి , నగేష్,నీలం నరేందర్, బుంగ శేఖర్, పుర్మ అంజయ్య, కాశమల్ల శేఖర్, చలిచీమల కృష్ణ, కట్ట సురేష్, వలమల బిక్షపతి, రత్నయ్య ఉన్నారు.

రోడ్డుపై దుమ్ము కమ్మేస్తోంది..

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణం నుంచి మంతపురి వెళ్లే రోడ్డుపై దుమ్ము కమ్మేస్తోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మంతపురి వెళ్లే దారిలో సిల్కనగర్ నుంచి హైవే బ్రిడ్జి వరకు రెండుకు ఇరు వైపులా మట్టి పోశారు. కానీ ఆ మట్టిని చదును చేయకుండా వదిలేయడంతో ఆ మట్టంతా రోడ్డుపై పేరుకు పోయింది. రోడ్డుపై ఉన్న మట్టిని శుభ్రం చేయకపోవడంతో గత కొన్ని నెలల నుంచి రోడ్డుపై దుమ్ము లేస్తోంది. పెద్ద వాహనాలు వచ్చి, పోయే క్రమంలో విపరీతంగా దుమ్ము లేవడంతో వెంట వస్తున్న వాహనదారులతో పాటు స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై దుమ్ము లేవకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



మంతపురి వెళ్లే రోడ్డును కమ్మేసిన దుమ్ము

వారాంతపు సంత.. ట్రాఫిక్ చింత

అడ్డగూడూరు: అడ్డగూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారంతపు సంతను అంబేద్కర్ చౌరస్తాలో గల ప్రధాన రోడ్డుపై నిర్వహిస్తుండడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోత్కూర్ -పాటిమట్ల, చౌల్లరామారం -మానాయికుంట రోడ్లపై వారాంతపు సంత జరుగుతుండడంతో ఈ రహదారులు క్రయ, విక్రయదారులతో రద్దీగా ఉంటుంది. దీనికితోడు సంతకు వచ్చిన వారు రోడ్డుపైనే వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీంతో వాహనవారులు, సంతకు వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వారాంతపు సంత రోడ్డుపై కాకుండా గ్రామ పరిధిలోని ప్రభుత్వ స్థలంలో లేదా మరోక చోటికి మార్చాలని పలువురు కోరుతున్నారు.



అడ్డగూడూరులో రోడ్డుపై నిర్వహిస్తున్న సంత

వార్డు అధికారుల బదిలీ

భువనగిరిటౌన్: సంక్షేమ పథకాల అమలులో భాగంగా భువనగిరిలోని వార్డు అధికారులను నూతన మున్సిపల్ కమిషనర్ రామలింగం బదిలీ చేశారు. వివిధ వార్డుల్లో గతంలో బిల్ కలెక్టర్లు, జూనియర్ అసిస్టెట్లు వార్డు అధికారులు ఉన్న వారిని రిలీవ్ చేస్తూ వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గ్రూప్-4 ద్వారా వచ్చిన 19 మంది ఉద్యోగులను వార్డు అధికారులు నియమిచడంతో పాటు, మరికొన్ని ప్రాతాలలో సీనియార్టి ప్రకారం 35 వార్డులకు వార్డు అధికారులను నియమించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మేనేజర్ సుమిత డిప్యుటేషన్ రద్దు కావడంతో ప్రస్తుతం ఉన్న ఆర్ఓ ప్రశాంతికి అదనపు బాధ్యతలు అప్పగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా హెల్త్ అసిస్టెట్ పి.ప్రదీప్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం పన్నుల వసూల్లు ప్రక్రియా ఉండడంతో సీహెచ్ నరేష్, పి.శ్రీనివాస్, రమేష్‌లను మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా నియమించారు.

మెనూ పక్కాగా అమలు చేయాలి

అడ్డగూడూరు : ప్రభుత్వ వసతిగృహాల్లో నూతన మెనూను పక్కాగా అమలు చేయాలని ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మంగమ్మగూడెంలో సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. భోజన శాలను, వంటగదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, ప్రిన్సిపల్ విజిన తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరు : విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎంపీడీఓ శంకరయ్య



గుండాల : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి

బీసీ బాలుర వసతి గృహం తనిఖీ

గుండాల : మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. బాలుర వసతి గృహానికి ప్రహరీ లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నూతన మెనూను సక్రమంగా అమలు చేయాలని హాస్టల్ వార్డెన్‌ను ఆదేశించారు. పదవ తరగతితో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట వార్డెన్ కిరణ్‌కుమార్, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ ధనుంజయ్ తదితరులు ఉన్నారు.

రామన్నపేట : రామన్నపేట ఎస్సీ బాలుర వసతిగృహాన్ని ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల నోట్స్‌ను పరిశీలించారు. క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు.

కనులపండువగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీ పార్వతీపరమేశ్వరుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు సీత దామోదర్, సీత హరినాథ్, కాశీవిశ్వనాథ్‌లు పట్టువస్త్రాలు, మంగళ సూత్రం, తలంబ్రాలను సమర్పించారు. కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బడుగు నిఖిత చేసిన భరతనాట్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉదయం ఆలయంలో శివపంచాయతన యజ్ఞం, శ్రీ మార్కండేశ్వరస్వామి అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయకార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్ట చంద్రమౌళి, మెరుగు యతీనందం, నక్క రాంచంద్రం, ఆటిపాముల నాగేశ్, పెండెం పాండు, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్టబత్తిని శిరీష, రుద్ర చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్తలు,భక్తులు



భరతనాట్యం చేస్తున్న నిఖిత

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి



మాట్లాడుతున్న వల్దాస్ రాజ్ కాళభైరవ

భువనగిరి : బస్వాపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల కమిటీ కన్వీనర్ వల్దాస్ రాజ్ కాళభైరవ అన్నారు. బుధవారం గ్రామంలో భూ నిర్వాసితులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం భూ నిర్వాసితులను అన్న విధాలుగా అందుకుంటామని అన్యాయం చేసిందన్నారు. భూ నిర్వాసితులకు భువనగిరి పట్టణంలోని 107 సర్వేలో స్థలాలు ఇచ్చినప్పటికీ నివాసాలకు అనుగుణంగా లేవన్నారు. ప్రభుత్వం భూ నిర్వాసితులకు ఖాతాల్లో నష్ట పరిహారం జమ చేయాలని లేని పక్షంలో కలెక్టరేట్ ఎదుట ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు పిన్నం నారాయణ, ఉడుత వీరస్వామి, మణికంఠ, బిచ్చాల మహేష్,నవీన్, బాలు, గణేష్, పాండు, లక్ష్మీ, అనసూయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

భువనగిరిటౌన్: చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. రూ. 2 లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలన్నారు. బడ్జెట్లో నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లెం కృష్ణ, ఏశాల అశోక్, బీసీ నాయకులు బండి జంగమ్మ, అన్యమైన వెంకటేశం, కస్తూరి భిక్షపతి, జల్ది రాములు, గోపగాని రాజు, పేరబోయిన బంగారి, మెరిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బీసీ హక్కుల సాధన సమితి ప్రతినిధులు

కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై నిరసన

భువనగిరిటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా, రైతాంగ, కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించాలని తెలంగాణ కార్మిక సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగా విధానాలను నిరసిస్తూ బుధవారం భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద పలు కార్మిక సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీజేపీ పాలనలో నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. పంటల గిట్టుబాటు ధర, పంట రుణాల మాఫీకి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమని విమర్శించారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు పెంచకుండా పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు రూపొందిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, కొండమడుగు నర్సింహ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి , మాయ కృష్ణ, ముత్యాలు, వెంకటేశ్, కొండాపురం యాదగిరి, సామల శోభన్, భాస్కర్, మాడుగుల స్వామి, జహంగీర్, రామకష్ణ, ఆంజనేయులు, కొండాపురం నరసింహ, వీర రాజు పాల్గొన్నారు.

కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

యాదగిరిగుట్ట: కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య ,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక , రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్, ఎస్‌కేఎం సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులను విస్మరించిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గంధమల్ల మాతయ్య, పుప్పాల గణేష్, సీఐటీయూ ప్రీమియర్ యూనియన్ జనరల్ సెక్రటరీ చెక్క రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు జోగు శ్రీను, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపగాని రాజు, సీఐటీయూ నాయకులు మంగ వెంకటేష్ , జాజిలాపురం శ్రీను, హమాలీ యూ నియన్ అధ్యక్షులు చుక్కల కృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు కళ్లెం సిద్దులుగౌడ్, శ్రీశైలం, నగేష్, మధు, మన్సూర్ పాషా, నాగరాజు, పాండు, అనిల్, శీను, నరేష్, బాలకృష్ణ, రాజు పాల్గొన్నారు.



భువనగిరి టౌన్: నిరసన తెలుపుతున్న కార్మిక, రైతు సంఘాల నాయకులు



యాదగిరిగుట్టలో..

కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగి, సీఐటీయూ జిల్లా నాయకులు కూరెళ్ల నర్సింహ్మ, ఎండీ.లతీఫ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ రాములమ్మ, గుండు లక్ష్మి, నాయకులు కూరపాటి రాములు, మేడి శ్రీను, కూరెళ్ల రోశయ్య, తొంట కృష్ణ, కూరెళ్ల ముత్తయ్య, అభినయ్, విజయ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

రాజాపేట : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన యూటీఎఫ్ మండలశాఖ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏ, పీఆర్సీ, గురుకుల పాఠశాలల టైం షెడ్యూల్స్ మార్చడానికి కృషి చేస్తామన్నారు. మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎం యాదయ్య, సైదులు, మండల అధ్యక్షుడు మధుసూదన్, లెనిన్, మైపాల్ రెడ్డి పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంటీఎస్‌కు నిధులు కేటాయించడంపై హర్షం

భువనగిరి : కేంద్ర బడ్జెట్‌లో ఎంఎంటీఎస్‌కు నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ పట్టణకమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దుర్గపతి లక్ష్మీనారాయణ, మాజీ జిల్లా కార్యదర్శి పంచద్దుల బలరాం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు పట్నం కపిల్, జనగాం కవితానర్సింహా చారి, రాళ్లబండి కృష్ణాచారి, రత్నపురం శ్రీశైలం, సతీస్, వెంకట్, రమేష్, స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం ప్రమాదకరం

మోత్కూరు : నూతన జాతీయ విద్యా విధానం ప్రమాదకరమని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, నాయకులు అన్నెపు వెంకట్, మండల కార్యదర్శి చందు, జాని, బన్ని, దిన్నూ, పవన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అకారణంగా ఉద్యోగులను తొలగించడం దారుణం

భువనగిరిటౌన్ : పట్టణంలోని సువాలీ ఎస్టేట్, జ్యుక్షియో డేటా కన్సోలేషన్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను అకారణంగా సంస్థ యజమాన్యం తొలగించడం దారుణమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. విధుల నుంచి తొలగించిన ఉద్యోగస్తుల సమస్యలపై బుధవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం వెంకటేష్, డీవైఎఫ్ఐ నాయకులు షేక్ రియాజ్, సాజిద్, సోహెల్, ఫయాజ్ పాల్గొన్నారు.

రాజ్యాధికారమే లక్ష్యం

భువనగిరిటౌన్ : రాజ్యాధికారమే పద్మశాలీల లక్ష్యం కావాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి పిలుపునిచ్చారు. బుధవారం పద్మశాలీ సంఘం జిల్లా కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మార్చి 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న పద్మశాలీ మహాసభను జయప్రదం చేయాలన్నారు. అనంతరం మహాసభలకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం శ్రవణ్ కుమార్, కొప్పెరి హరి శంకర్, చిక్క వెంకటేశ్వర్లు, చింతకింది శ్రీధర్, శ్రీరామ్ సత్తయ్య, బింగి వైకుంతం, వంగరి బాల నరసయ్య, రామకష్ణంరాజు, యువజన విభాగం అధ్యక్షుడు బింగి భరత్ కుమార్ పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

త్రిఫ్టు పథకాన్ని వర్తింపజేయాలని వినతి

భువనగిరిటౌన్ : త్రిఫ్టు పథకాన్ని చేనేత కార్మికులతో పాటు, వారి అనుబంధ కార్మికులకు కూడా వర్తింపజేయాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తూరి బిక్షపతి, జల్ది రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, నేత కార్మికులు ఎలగందుల ప్రభాకర్, పొట్ట బత్తిని లక్ష్మణ్, మార్గం రాజు తదితరులు పాల్గొన్నారు.

సమాధులను కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని 29వ వార్డు తాతానగర్‌లో గల శ్మశానవాటికలో ముదిరాజ్, గంగపుత్ర కులస్తులకు సంబంధించిన సమాధులను కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గంగపుత్ర, ముదిరాజ్ సంఘాలు, అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో బుధవారం శ్మశాన వాటిక వద్ద నిరసనకు దిగారు. శ్మశాన వాటికను ఆక్రమించి ఏర్పాటు చేసిన ప్రహరీని కూల్చివేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా శ్మశాన వాటికలో తమ తాత ముత్తాతల సమాధులు ఉన్నాయని కొందరు వ్యక్తులు కావాలని భూమిని కబ్జా చేసి సమాధులను కూల్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్, రెవెన్యూ రికార్డులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ, నర్ల నర్సింగరావు, కిరణ్ కుమార్, ఏషాల అశోక్, పూస ఆంజనేయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రేపు ఆలయ హుండీ లెక్కింపు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ హుండీలను ఈ నెల 7న లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: ఈ నెల 24నుంచి నిర్వహించనున్న రాచకొండలోని హజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఉర్సుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హైదారాబాద్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో దర్గా ముతవల్లి మహమ్మద్ ఇమ్రాన్, దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎండీ అక్బర్ అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనునాయక్, నాయకులు భిక్షపతినాయక్, ముద్దంగుల నర్సింహ, ఏపూరి సతీష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో గల ప్రాచీన శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ఈ నెల 24నుంచి 27వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు గిరి, పాలకూర్ల యాదయ్య, చైర్మన్ పాలకూర్ల సతీష్, సోమన బోయిన కృష్ణకుమార్, పట్నం రాములు, చంద్ర మౌళీ, అంజయ్య పాల్గొన్నారు.

కోక భిక్షంకు సన్మానం

మోత్కూరు : సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మోత్కూరు మండల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సమావేశంలో చర్చించారు. అనంతరం శివాని ఆర్ట్స్ వ్యాస కళాక్షేత్రం అవార్డు పొందిన కోక భిక్షంను సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గనగాని నర్సింహ గౌడ్, పురుగుల రమేష్, యాదగిరిరెడ్డి, కొల్లు సైదులు, బీసు మల్లేష్, యుగేంధర్, నరహరి, జనార్దన్, చంద్రమౌళి పాల్గొన్నారు.

బడ్జెట్‌లో యువతకు నిరాశే

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో యువతకు నిరాశే మిగిలిందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ అన్నారు. పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బుధవారం నిర్వహించిన డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు బోదాసు నరేష్, గుడ్డేటి సుర్జిత్, రత్నం శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.

ఆడపిల్లలను కాపాడుకుందాం

బీబీనగర్: ఆడపిల్లలను కాపాడుకోవాలని మహిళా సాధికారత కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్టు నికిత అన్నారు. మండల కేంద్రంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం 'బేటీ బచావో-బేటీ పడావో' దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టిన ఆడపిల్లల పేరుపై మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎస్ పుష్ప, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాకలోని సర్వే నంబర్ 8లో గల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేస్తున్నారని.. ఆ భూముల్లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, పోతు ప్రవీణ్, కనకయ్య, పరుశరాములు, పి.రవి, జి.స్వామి, ఆంజనేయులు, ఉపేందర్, భవాణి, పార్వతి, సరిత, యాదమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని సిరిపురం శ్రీ మార్కొండేయస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ భద్రావతీదేవి భావనారుషి రథోత్సవాన్ని బుధవారం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఆలయచైర్మన్ రాపోలు విశ్వనాథం, నిర్మాణకమిటీ చైర్మెన్ గుండు రాములు, బడుగు రమేష్, పున్న వెంకటేశం, జెల్ల శ్రీనివాస్, రాపోలు రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఆయనవెంట నాయకులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, బత్తుల క్రిష్ణగౌడ్, గోదాసు పృధ్వీరాజ్, వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం, జమీరొద్దిన్, ఎండీ అక్రం, కొమ్ము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిగుండాల మహోత్సవం

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలో శ్రీ గౌరీ సమేత చంద్రశేఖరస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అగ్నిగుండాల మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేకపూజలు, అభిషే కాల అనంతరం ఆలయ అర్చకుడు బేతోజు సత్య నారాయణశాస్త్రి అర్చకబృందంతో పాటు, భక్తులు అగ్నిగుండాల గుండా నడిచి భక్తిని చాటుకున్నారు. అనంతరం గెలుపు ఉత్సవాన్ని నిర్వహించారు.

వైభవంగా శతఘటాభిషేకం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీమార్కండేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం శతఘటాభిషేకం నిర్వహించారు. స్థానిక శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నుంచి మహిళలు జలబిందెలు తీసుకువచ్చి ఆలయంలోని శివలింగానికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం, ధర్మకర్తలు పాల్గొన్నారు.